విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 19 జనవరి 2025 | 8 పేజీలు

తిరుపతి డీఎస్పీ వెంకట నారాయణపై వేటు

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఆరుగురు మృతిచెందారు. మరుసటి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితోపాటు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతికి చేరుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పద్మాతి ఆసుపత్రి వద్ద ఉండగా ఆలస్యంగా రావాలని జగన్మోహన్ రెడ్డికి పోలీసు అధికారులు సూచించారు. అయితే ఉప ముఖ్యమంత్రి ఉన్న సందర్భంలోనే జగన్మోహన్ రెడ్డి పద్మావతి ఆసుపత్రికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి ప్రధాన కారణం సంబంధిత డీఎస్పీ వైఫల్యమేనని గ్రహించిన ప్రభుత్వం వెంకట నారాయణను డిజిపికి రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అతని స్థానంలో వై.శ్యాంసుందర్ రాజమండ్రి లో మహిళ పోలీస్ స్టేషన్లో డిఎస్పీగా పనిచేస్తూ బదిలీపై తిరుపతి సిసిఎస్కు బదిలీ చేశారు. ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

అట్టహాసం ప్రారంభమైన...

ఫ్లెమింగో ఫెస్టివల్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో 18.01.2025 : ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 పక్షుల పండుగ కార్యక్రమాన్ని అట్టహాసంగా హెూలీ క్రాస్ సర్కిల్ నుండి ర్యాలీగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ , స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ జెసి శుభం బన్సల్, ఆర్డీ టూరిజం రమణ ప్రసాద్ తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని పలు కళారూపాల విన్యాసాల ప్రదర్శనతో, మేళ తాళాల నడుమ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమం జరగనున్న జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకుని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. లిసూళ్లూ రుపేట లో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భముగా వివిధ శాఖలకు చెందిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్, మెడికల్ క్యాంప్,

2లో

విసిఐ మెప్పుకోసమే అధ్యాపకుల నియామకాలా ?

- శాశ్వత ప్రాతిపదికన ఖాళీలు భర్తీ చేయండి
- గరివిడి వెటర్నరీ విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతీయకండి
- వెటర్నరీ విసికి రైతు సంఘం విజ్ఞప్తి

విజయనగరం జిల్లా గరివిడి పశువైద్య కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెప్పుకోసం తాత్కాలిక నియామ కాలు డిప్యూటేషన్లతో సరిపెట్టడం తగదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు, రైతు సంఘం నేత డాక్టర్ టి.జనార్ధన్‌లు శనివారం ఎస్వి వెటర్నరీ విశ్వవిద్యాలయ విసికి వినతిపత్రం అందజేశారు.

వార్త మెయిన్‌లో

ఆశ నిరాశై...

- ఆశగా వచ్చి నిరాశగా వెనుదిరిగి
- గతంలో లేని ఆటంకాలు ఇప్పుడు ఎందుకు?
- వణ్యప్రాణ విభాగ అధికారుల తీరుపై నేలపట్టులో పర్యాటలకులు అసంతృప్తి
- వీరు చేయరు... వారిని చేయనివ్వరు
- జనసంద్రమైన నేలపట్టు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: ఆసియా ఖండంలోనే అంతర్జాతీయ వ్యాప్తంగా పేరు గాంచిన నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రంలో వణ్యప్రాణ అధికారుల తీరుతో ఎంతో ఆశగా వచ్చిన పర్యాటకులు నిరాశగా తిరుగు ముఖం పట్టారు. దేవుడు కరుణించినా పూజారి కరుణించలేదు అనే సామెతగా ఇక్కడ పనిచేసే అధికారుల తీరును పలువురు ప్రశ్నిస్తున్నారు.

వార్త 2లో

ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్

(మొదటి పేజీ తరువాయి) హార్టికల్చర్, అగ్రికల్చర్, అటవీ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తిరుపతి, ఆప్కో, చేనేత, హ్యాండీక్రాఫ్ట్స్ కలంకారి, ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, శిల్పారామం, షార్ అంతరిక్ష కేంద్రం నమూనా స్టాల్, శ్రీ సిటీ పరిశ్రమలకు సంబంధించిన స్టాల్, స్టేట్ బ్యాంక్ మరియు అనుబంధ సంస్థ బ్యాంకులు, పర్యాటకశాఖ వారి ఫుడ్ కోర్ట్, వీనస్ వారి ఉచిత వైద్య శిబిరం, బ్రహ్మకుమారిస్ వారి మెడిటేషన్ సెంటర్ మరియు స్థానికంగా ఏర్పాటుచేసిన వంటశాలలు, ఫుడ్ కోఆర్ట్స్ లను, పశు సంవర్ధక శాఖ తదితర స్టాల్లను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేశ్, ఎంఎల్ఏ నెలవల విజయ శ్రీ, కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాజీ మంత్రి పరశా రత్నం, మాజీ ఎంఎల్సీ వాకాటి నారాయణ రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. సార్ అంతరిక్ష పరిశోధన కేంద్రం నమూనా స్టాల్, శ్రీ సిటీ స్టాల్ పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది.

ఆశ నిరాశై...

(మొదటి పేజీ తరువాయి) గత నాలుగేళ్లుగా ఆగిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి నిధులు కేటాయించి ఘనంగా ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో తిరుపతి జిల్లా నేలపట్టు, భీములవారిపాళ్లెం, శ్రీసిటీ, పడవలరేవు, అట్టకనితిప్ప, సూళ్లూరుపేట ప్రాంతాలలో ఆరు మంది ప్రత్యేక అధికారులను ఇంచార్జ్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఘనంగా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలను రూపొందించారు. అయితే దొరవారిసత్రం మండల పరిధిలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో వణ్య ప్రాణ అధికారులు పర్యాటకుల తీరుపై అసంతృప్తిగా బయటకు వెళ్తున్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ అంటే సుదూర పాంత్రాల నుండి వేలాది మంది పర్యాటకులు పక్షుల కేంద్రాన్ని సందర్శించి పక్షుల వీన్యాసాలను తిలకిస్తారు. అదే విధంగా కేంద్రంలో ఏర్పాటు చేసే వివిధ రకాల ప్రదర్శనలు తిలకించి వెళ్లడానికి కేంద్రానికి బారులు తీరుతారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్రంలో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకపోవడంతో పర్యాటకులు అసంతృప్తిగా ఇంటి ముఖం పట్టారు. గతంలో ఈసి కేంద్రం వద్ద పర్యాటకులను ఆకట్టుకునేందుకు పాముల ప్రదర్శన, మ్యాజిక్ షోలు తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేసి పర్యాటలను ఆకట్టుకునే వారు. కానీ స్థానిక అధికారులు ఈ కార్యక్రమాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేయడానికి అనుమతులు లేవని తిరస్కరించడంపై పలువురు విమర్శలు చేస్తున్నారు. గతంలో ఈ కేంద్రంలోనే చేసిన ఈ కార్యక్రమాలకు లేని ఆటంకాలు నేడు ఎందుకు వచ్చాయంటూ పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

ఏర్పాట్లు బేష్...: ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు చేయడంతో అధికారులు శభాష్ అనిపించుకున్నారు. నేలపట్టు పక్షుల కేంద్రానికి గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆధ్వర్యంలో నాయుడుపేట సిఐ సంగమేశ్వరావు, తహశీల్దారు శైలకుమారి, ఎస్ఐ అజయ్ కుమార్, జిల్లా పర్యాటకల శాఖ అధికారి జనార్ధన్, ఎంపిడీవో గోవర్ధనా తదితరులు తమదైన శైలిలో ఏర్పాట్లు చేసి అందరి నోట శభాష్ అనిపించుకున్నారు. సుదూర ప్రాంతాలైన బెంగుళూరు, తమిళనాడు, హైదరాబాద్, కేరళా తదితర ప్రాంతాల నుండి పర్యాటకులు నేలపట్టు కేంద్రంలో విడిడి చేసి వీదేశి విహంగాలను తిలకించారు. అదే విధంగా ఫిల్మ్ షో, జింకల పార్క్, చిల్డ్రన్ పార్క్‌లు పర్యాటకలను ఎంతగానే ఆకట్టుకన్నారు. నేలపట్టు వేలాది మంది జనసందడితో క్రిక్కిరిసింది. ఈ ఏదాడి అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చినప్పటికీ ఎలాంటి కార్యక్రమాలు చేప్పటకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. అయితే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

– రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మునిరత్నం రెడ్డి

విశాలాంధ్ర – తిరుచానూరు : తిరుచానూరు పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం తిరుచానూరు పంచాయతీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో తిరుచానూరు పంచాయతీ లో పలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పంచాయతీలు పరిశుభ్రంగా ఉంటేనే రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటయని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అని అన్నారు. తిరుచానూరు పంచాయతీలో గతంలో అనేక ప్రాంతాల్లో చెత్తాచెదారులతో నిండి ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెత్త నిర్మూలన పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తరలించడం జరిగిందని, త్వరలోనే మిగిలిన చెత్త మొత్తాన్ని శుభ్రం చేయడానికి ఈ కార్యక్రమం ఒక వేదిక అవుతుందన్నారు. అంతేకాకుండా పంచాయతీలో పలు అభివృద్ధి పనులు కూడా మొదలయ్యాయని, స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేకించి పరిశుభ్రత కోసం కేటాయించడం అందులో అధికారులను, నాయకులను భాగస్వాములు చేయటం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమాలు ఒక చంద్రబాబు నాయుడుకే సాధ్యమని తెలిపారు. తిరుచానూరు పంచాయతీలో చెత్త నిర్మూలన కోసం ప్రజలందరూ సహకరించాలని తద్వారా పరిశుభ్రమైన తిరుచానూరులో త్వరలో చూస్తామని మునిరత్నం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివశంకర్, పంచాయితీ ఈవో వెంకటరత్నం, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో అపశృతి



విశాలాంధ్ర –చిత్తూరు: చిత్తూరులో జరుగుతున్న పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్. పక్రియ లో మహిళా అభ్యర్థి స్వల్పంగా గాయపడింది. వెంటనే చిత్తూరు జిల్లా పోలీస్ రిక్రూట్మెంట్ ఇంచార్జ్ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ సంబంధిత సిబ్బంది ద్వారా హుటాహుటిన వెంటనే వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి తీసుకెళ్లారు. వాయల్పాడు కు చెందిన షకీలా శనివారం జరిగిన కానిస్టేబుల్ పోలీస్ రిక్రూట్మెంట్ పోటీలలో 1600 మీటర్ల పరుగు పందెంలో కాలుజారి కింద పడ్డారు అయితే ఆమెకు ఫ్రాక్చర్ కావడంతో వెంటనే ఇంచార్జ్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్పీ ఈ సమాచారం పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ రవి ప్రకాష్, దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. చిత్తూరు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి వైద్యులను సంప్రదించి వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ఎస్పీ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమెను మదనపల్లిలోని హాస్పిటల్ కు తీసుకెళ్లెందుకు కావలసిన ఏర్పాట్లను చేసి గాయపడిన మహిళను వాహనం ద్వారా మదనపల్లి పంపించారు.

ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం అంబేడ్కర్ భవన్ లో ఈ నెల 24, 25వ తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే తిరుపతి జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య రెండవ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కత్తి రవి, రామకృష్ణ, సీపీఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాళహస్తిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య సభలకు యువత పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. మొదటి రోజున బహిరంగ సభ ఉంటుందన్నారు. రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత, నిరుద్యోగులు తరలిరావాలని వారు కోరారు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్నప్పటికీ ఉద్యోగాల భర్తీకి కనీసం ఒక్క ప్రకటన కూడా ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. ప్రతి యేటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. ఏయే శాఖలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో అన్న విషయం ప్రకటించకుండా... జాబ్ క్యాలెండర్ ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నరన్నారు. తొలి సంతకం ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి మెగా డీఎస్సీ పై పెట్టినప్పటికీ ఇంకా కార్యరూపం దాల్చలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి వెంటనే ప్రకటన జారీ చేయాలని వారు డిమాండు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ గా చేసి... అమరావతిలో అన్ని ప్రాంతాల వారికి ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి,ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి, యువతకు కల్పించిన హక్కులు కోసం ఏఐవైఎఫ్ పోరాటం చేస్తోందన్నారు. ఫిబ్రవరి 6 నుంచి 9 వరకు శ్రీకాకుళం నగరంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఫిబ్రవరి 6న యువత నిరుద్యోగులతో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభలో యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మించల శివకుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు తొండు మల్లికార్జున్, శ్రీనివాసులు, సురేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ ముని చందు, రాజు, ముని తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానించిన జనసేన పార్టీ నాయకులు

విశాలాంధ్ర – సూళ్లూరుపేట: సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి రాష్ట్ర పర్యాటక శాఖ మరియు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కందుల దుర్గేష్ ని వేదికపై సూళ్లూరుపేట జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నా కాటయ్య ఘనంగా సన్మానించడం జరిగినది. పై కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు వల్లూరు కిరణ్, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా యువత ఉపాధ్యక్షుడు పరస రాజా, పట్టణమునకు చెందిన జనసేన పార్టీ సైనికులు సాయి తేజ, ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం నీకు పట్టదా?

తాగునీటి విషయంలో రాజకీయం వద్దు :రాకేష్ రెడ్డి

విశాలాంధ్ర – పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామంలో రెండు మినరల్ వాటర్ ప్లాంట్స్ ఉన్నాయి, ఈ రెండు ప్లాంట్ల నుండి ప్రజలు తాగునీటిని తీసుకెళ్లి ఉపయోగించుకుంటున్నారు, రెండు రోజుల క్రితం గ్రామంలో ఒక ప్లాంట్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఒక వాటర్ ప్లాంట్ నుంచి నీరు తీసుకోవడానికి వీలు లేదంటూ దండోరా వేశారని దీని వెనుక కామరెడ్డి సత్యనారాయణరెడ్డి ఉన్నారంటూ ప్రచారం జోరుగా సాగుతుంది, ఈ నేపథ్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకుడు రాకేష్ రెడ్డి పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుచూ,అపర దాన కర్ణుడైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాతృత్వముతో అమృత ధార పథకం ద్వారా చిల్లకూరు గ్రామపంచాయతీలో ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాల నుండి ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందిస్తున్నామని దానికి అయ్యే ఖర్చు ప్రతి రూపాయి వేమిరెడ్డి భరిస్తున్నారని, అలాంటి వారి మీద పలు విమర్శలు చేస్తూ ఒక్క కేను 20 రూపాయలకు అమ్ముకుంటున్నారంటూ అవాస్త ప్రచారం చేయడం సిగ్గుచేటని అలాంటి సంప్రదాయం మాకు లేదని ఆయన ఏ దేవ చేశాడు, ఇదే చిలుకూరు గ్రామంలో ఆయన ఇంటి పక్కన ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నుండి ఒక్కొక్కరికి ఒక్కకేను మాత్రమే ఇవ్వబడుతుందంటూ బోర్డు పెట్టి ,అక్కడకు ఆయనకి గిట్టని వ్యక్తులను రాకూడదని దండోరా వేయించిన హీనసంస్కృతి మాకు లేదని ఇకనైనా ఇలాంటి హేమమైన పనులు మానుకోవాలని లేనిచో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన తెలియజేశాడు,

పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం కాలమానిని ఆవిష్కరణ



విశాలాంధ్ర – పలమనేరు : పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 కాలమానిని స్థానిక ఎన్జీవో హెూం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, కార్యదర్శి జయమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం అసోసియేట్ అధ్యక్షుడు హరి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు నిత్యావసర సేవలను అందిస్తూ కీలకమైనటువంటి పాత్ర నిర్వహిస్తున్నారని అట్టివారి సమస్యలపై ఇకనైనా ప్రభుత్వం దృష్టి సారించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. పదోన్నతులు కల్పించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు బి.ఎన్.సుధాకర్ రావ్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ఒక జాబ్ చార్ట్ ప్రకారం లేకుండా ఏవేవో పనులు అప్పగించి ప్రతి రోజూ పరీక్ష పెట్టినట్టుం దన్నారు. సచివాలయ సిబ్బంది హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం తప్పనిసరి గా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు,వేణు గోపాల్, మధు, సుబ్రమణ్యం, జఫ్రుల్లా,రాంబాబు, గణేష్, సురేష్, బిందు,జయకుమార్, బాలాజీ, విజయ్, కిరణ్, సురేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

యువకులకు క్రీడల పోటీలు

విశాలాంధ్ర – గంగవరం : కేంద్ర ప్రభుత్వ యువత మరియు క్రీడల విభాగం క్రింద పని చేస్తున్న నెహ్రూ యువకేంద్ర చిత్తూరు విభాగం మరియు గంగవరం సంజీవని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంగవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు యువకులకు బ్యాడ్మింటన్, పరుగు పందెం , వాలీబాల్ క్రీడల యందు బ్లాక్ లెవల్ పోటీలు ఆదివారం ఉదయం 9 గంటల నుండి నిర్వహించి, విజేతలకు కేంద్ర ప్రభుత్వ పరంగా ధ్రువీకరణ పత్రాలు మరియు మెడల్స్ అధికారుల ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని సంజీవని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేష్ తెలిపారు.ఆసక్తి కల యువకులు పాల్గొనాలని పేర్కొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా పొరక పట్టి అధికారులు, సిబ్బంది తో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది కమిషనర్ తో కలసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే స్వచ్ఛాంధ్ర – స్వచ్‌దివస్‌కార్యక్రమంముఖ్య ఉద్దేశ్యమన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవం కోసమే ఎన్టీఆర్ టిడిపిని స్థాపించారు

- రామారావు వర్ధంతి వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర - సత్యవేడు: తెలుగువారి ఆత్మగౌరవం కోసమే దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినట్టు సత్య వేడు టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మం డలంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం పార్టీ శ్రేణులు, అభిమా నులు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో పలువురు పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ పరిశీల కులు చంద్రశేఖర్,సమన్వయకర్త శ్రీపతి బాబు, మాజీ మండలా ధ్యక్షులు పరమశివం తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో నంద మూ రి తారక రామారావు ఒక విప్లవాన్ని తీసుకొచ్చార న్నారు. కష్టజీవుల కన్నీళ్లు,అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందన్నారు.ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఉపయోగపడే అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు.ఇందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తుల్లో సమాన వాట,మండలీకరణ వ్యవస్థ,తెలుగు గంగ ప్రాజెక్టు వంటివి ఎన్నో ఉన్నట్లు ఆయన వివరించారు.అంతకుమునుపు టిడిపి నేతలు గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు.తదనంతరం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులతో కలిసి పలువురికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుందర్ రామిరెడ్డి,లోకయ్య రెడ్డి,బాల సుందరం రెడ్డి,మురళి(చికెన్ చిన్న),రాధాకృష్ణయ్య,శశిమోహన్ నాయు డు,దిలీప్, జగన్నాథ రెడ్డి,జడేరి బాబు,షణ్ముగం,సురేంద్ర రెడ్డి,సుబ్ర హ్మణ్యం రాజు, హేమభూషణం, శివానందం,మోహన్,అరుల్ నాదన్, ధనశేఖర్, ముని నాదం పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - వెంకటగిరి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి పట్టణ ములోని ఎన్టీఆర్ కాలనీ నందు ఆయన విగ్రహానికి నివాళులర్పించిన రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు వెంకటగిరి పట్టణము నందు ఎన్టీఆర్ కాలనిలో శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదే శాల మేరకు వెంకటగిరి పట్టణ, రూరల్ అధ్యక్షుళ్లు గార్ల ఆధ్వ ర్యంలో ముఖ్య అతిధి గా రాష్ట్ర కార్యదర్శి గంగోడు నాగేశ్వరావు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు నంద మూరి తారకరా మారావు 29వ వర్ధంతి కార్యక్ర మంలో పాల్గొన్ని నివా ళిలు అర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్, రాష్ట్ర కమిటీ సభ్యులు, పట్టణ, రూరల్ పట్టణ కమిటీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమనులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్: ఎంపీడీవో

విశాలాంధ్ర - పెద్దపంజాణి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి నెల మూడో శనివారం మండలం లో అన్ని గ్రామపంచా యతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిర్వ హించాలని ఎంపీడీవో బాలాజీ తెలిపారు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ వెలుగు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ర్యాలీలు నిర్వహించారు, పారిశుద్ధ్య నిర్వహణ చేపడుతామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో వద్ద నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి భాస్కర్, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, జూని యర్ అసిస్టెంట్ గజేంద్ర, టైపిస్ట్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాల పట్ల స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పట్ల ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛాంద్ర కార్యక్రమాల గురించి పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులకు వివరించారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమానుపురంలో శనివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థా పకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడు కలు ఘనంగా నిర్వ హిచారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్ మాట్లాడుతూ... ఎన్టీ రామారావు కర్షక, శ్రామిక, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవం దేశం నలుమూలల చాటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు సోయిండి ఈశ్వర్ రెడ్డి, ముని శంకర్ రెడ్డి, మునిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి,శివ కుమార్ రెడ్డి, వెంకటముని రెడ్డి, చంద్రశేఖర్, నజీర్, మోహన్ పగడాల, పసుపులేటి సుబ్రహ్మణ్యం, సుధాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్‌కు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - పుంగనూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్ కు పుంగనూరు జనసేన నాయకులు వి ఎస్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత కోలా సోమశేఖర్ లక్ష రూపాయల విరాళం చెక్కును రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తును కలిసి శనివారం విజయవాడలో అందజేయడం జరిగింది ఈ సందర్భంగా జనసేన నాయకులు సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పారా వాలీబాల్ క్రీడలకు తన వంతు విరాళం అందించామ న్నారు అలాగే దివ్యాంగులు ఎంతో కష్టపడి ఆడుతున్న ఈ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న తుని లో జరగనున్న పార వాలీబాల్ క్రీడలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పారా వాలీబాల్ క్రీడలను గుర్తించి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన సోమశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులలో ఉన్న క్రీడా నైపుణ్యంలో బయటకు తేవడానికి వారిని ప్రోత్సహించడం చాలా సంతోషకరమన్నారు జాతీయస్థాయిలో మన రాష్ట్రం తరపున దివ్యాంగులు ఒలంపిక్స్ లో పాల్గొ నాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి పగడాల రమణ, రాయల్ కుమార్, చక్కెర శివకుమార్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాదిపాకల గోపి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.విజయకుమార్ నాయుడు సూచనలతో శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాదిపాకల గోపిలు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసినివాళులర్పించి, ఎన్‌టిఆర్ చేసిన సేవలను స్మరించుకున్నారు.

కానిస్టేబుళ్ల ఎంపికలో 9వ రోజు కొనసాగిన మహిళా, పురుష అభ్యర్థులకు పరీక్షలు

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు జిల్లా కానిస్టేబుల్‌ల ఎంపిక ప్రక్రియ ఇంచార్జ్ ఎస్పీ వి.రత్న పర్యవేక్షణలో అధికారులు మరియు సిబ్బందితో పకడ్బంధీగా పరీక్షల నిర్వహణ.ఇప్పటి వరకు జరిగిన పరీక్షల నిర్వహణలో అత్యధికంగా 750 మంది పాల్గొన్నారు. స్టైఫండరీ కేడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుళ్ల దేహ దారుఢ్య మరియు సామర్థ్య పరీక్షలు చిత్తూరు జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ మైదానంలో 9వ రోజు కూడా పకడ్బంధీగా కొనసాగాయి. కానిస్టేబుల్‌ల ఎంపిక ప్రక్రియలో 9వ రోజు అభ్యర్థులకు పరీక్షల నిర్వహణకు కానిస్టేబుల్‌ల ఎంపిక ప్రక్రియ ఇంచార్జ్ ఎస్పీ వి.రత్న, ఐపిఎస్ అన్ని జాగ్రత్తలు తీసుకు న్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు జరిగిన పరీక్షల నిర్వహణలో అత్యధికంగా 750 మంది పాల్గొన్నారు. ఫిజికల్ మెజర్మెంట్ లో భాగంగా పురుషులకు ఎత్తు, ఛాతీ మరియు మహిళలకు ఎత్తు, బరువు కొలిచారు. అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డుఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు ఈ పరీక్షలు పటిష్టంగా జరిపించారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలు... బయోమెట్రిక్ అథెంటికేషన్, ఫిజికల్ మెజర్మెంట్ పరీక్షలు, ఆర్ ఎఫ్ ఐ డి ట్యాగుల పంపిణీ, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు(1600 మీటర్లు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్) రిజల్ట్ కౌంటర్ వరకు కేటాయించిన విధులను సిబ్బంది పకడ్బంధీగా నిర్వహించారు.భర్తీ పక్రియ పారదర్శకముగా మరియు పూర్తిగా అభ్యర్థుల ప్రతిభ పాటవల ఆధారంగానే జరుగుతుందని కావున అభ్యర్థులు మరియు వారి తల్లితండ్రులు దళారులను మరియు మధ్యవర్తులను నమ్మకుండా, మోసపోకుండా వుండవలనని, ఎవరైనా మేము భర్తీకి సహకరిస్తాము అని నమ్మబలికిన డయల్ 100 కు గాని పోలీసు నెం. 9440900005 కు గాని ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు.

సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించండి

- ఆరోగ్య సిబ్బంది శిక్షణలో దాసుకుప్పం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: ఇంటింట సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ కోరారు.శనివారం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి సర్వే నిర్వహణపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ జనవరి 20 తేది నుంచి ప్రారంభం కానున్న కుష్టు వ్యాధి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలన్నారు.సంబంధిత ఏఎన్ఎం,ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి కుష్టు వ్యాధిపై ఆరా తీసి గుర్తించాల్సి ఉందన్నారు.ప్రధానంగా మైక్రో బ్యాక్టీరియా లేప్రే బ్యాక్టీరియా ద్వారా కుష్టు వ్యాధి వస్తుంది అన్నారు.దీని ప్రభావం చర్మం,నరాలు,మ్యూకస్పై పడుతుందని ఆయన వివరించారు.అనుమానితులను గుర్తించి నమోదు చేయాలని ఆయన ఆదేశించారు.లక్షణాలు తీవ్రత అధికంగా ఉన్న వారిని వెంటనే పీహెచ్సి ఆసుపత్రులకు పంపాలన్నారు.అనుమానితులకు పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామన్నారు.రెండో విడత సర్వే సర్వే జనవరి 20 నుంచి ప్రారంభించి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు కొనసాగుతుం దన్నారు.అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై వైద్యులు,ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం, నాగజ్యోతి,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో వాయిదా పడ్డ చేపల చెరువు పాట

- కానరాని డిపాజిట్ దారులు

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరు గ్రామం సచివాలయం నందు శనివారం కోర్టు ఉత్తర్వులు ప్రకారం మత్స్య సంపద పట్టుకుని అమ్ముకొనుట కొరకు వేలంపాట నిర్వహించడం జరిగినది, వేలం పాట పాడదలచిన వారు 41 వేల రూపాయలు డిపాజిట్‌గా పంచాయతీ కార్యదర్శి దగ్గర చెల్లించి అనుమతి పొందాలి, పాట అనంతరం పాడిన నగదు నుండి సగము వెంటనే చెల్లించాలి మిగిలిన సగభాగము ఏడు రోజులలో చెల్లించని యెడల వేరొకరికి పాటలో ఉన్నవారు ఆ పాట పాడిన మొత్తము నగదు చెల్లించిన ఎడల వారికి చెరువులోని మత్స్య సంపదను అప్పగించు నటుకు పంచాయితీ కార్యదర్శికి పూర్తి అధికారం ఉంటుందని తెలియజ చేయడం జరిగినది.గత కొంతకాలంగా ఈ విషయమై పలు వివాదాలు ఉన్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని ఎవరూ పాట పాడడానికి ముందుకు రాలేదని స్థానికులు తెలియజే శారు.ఈ ఓపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలం పాట ఉదయం 10 గంటలకు ప్రారంభం గాక 11 గంటల వరకు ఎవరూ రాకపోవడంతో మైకు ద్వారా ప్రతి అర్ధగంటకోసారి ప్రకటన చేస్తూ ఎవరూ రాని కారణంగా 12 గంటలకు డిపాజిట్ కట్టి వేలం పాట పాడుటకు గ్రామములో ఏ ఒక్కరు రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు, తిరిగి వేలంపాటి ఎప్పుడు అనేది తెలియజేస్తామని పంచాయతీ కార్యదర్శి సూర్య కిరణ్ తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యుగపురుషుడు ఎన్టీ రామారావు

-మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నందమూరి తారక రామారావు యుగపురుషుడని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్థంతి వేడులను శనివారం ఎస్సీవీనాయుడు తన స్వగృహంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ... లోకంలో అరాచకాలు ప్రబలినప్పుడు దేవుడు మానవ రూపంలో జన్మించి లోకాన్ని కాపాడ తారని... అలాంటి కారణ జన్ములు ఎన్టీఆర్ అన్నారు. సమాజమే దేవాలయం ఉన్న ఆయన మాటల స్ఫూర్తితో మనమందరం సమాజం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ స్కిట్ చైర్మన్ గురు దశరథం, సత్రవాడ ప్రవీణ్ కుమార్, ప్రకాష్ నాయుడు, గోగినేని భాస్కర్ నాయుడు, గోవింద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, మాజీ సర్పంచ్ హరి నాయుడుపాల్గొన్నారు.

తెలుగు జాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన గొప్ప ఘనత ఎన్టీఆర్ దే

- మేకల తిరుమల రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తెలుగు జాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన గొప్ప ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దేనని తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి కొనియాడారు శనివారం మండల కేంద్రము లో దివంగత నేత ఎన్టీఆర్ 29 వ వర్థంతి ఘనంగా జరిగింది ముందుగా మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, చేకూరి జనార్ధన్ చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నబాబు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహా రెడ్డి, కోరా హరిప్రసాద్, నాయకులు పసుపులేటి విజయకుమార్ ,ధనంజయులు, కొల్లంగుంట ముని రామిరెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి,జయచంద్ర నాయుడు, విజయకుమార్ రెడ్డి, జీవరత్నం,కోటీశ్వర రెడ్డి, గరుడాద్రి నాయుడు,సి రవి ప్రసాద్,బి గోపి, సురేష్ నాయుడు, చంద్రబాబు, సుగుణమ్మ ఎన్టీఆర్ అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర -గూడూరు : ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలను భాగస్వామ్యులు చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులు చొరవ చూపాలని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచించారు . గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్వయంగా ఆయన చీపురు పట్టి పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను శుభ్రపరిచి మున్సిపల్ కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు. ఈకార్యక్రమంలోమున్సిపల్‌శాఖఅధికారులుకార్మికులుపాల్గొన్నారు.

మ్యూజిక్ ఫెస్టివల్ - రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్‌ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్ లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన మూడోవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. సంక్రాంతిని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కార్తీక్ మహేంద్ర మాట్లాడుతూ మ్యూజిక్ విశ్వజననీయ భాషకు చిరునామాగా, యువతకు మ్యూజిక్ ను తమ కీలకమైన అభిరుచి మూలస్థంభంగా సంబరం చేసుకునేలా దీని రూపొందించమన్నారు. సీఈఓ అజయ్ గుప్త మాట్లాడుతూ "రాయల్ స్టాగ్ నేటి యువత కోసం మ్యూజిక్ ను ఒక కీలకమైన అభిరుచి అంశంగా ఎల్లప్పుడూ భావించింది. అందుకే ఇలాంటి వాటిని ముందుకు తీసుకొస్తున్నామన్నారు. మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ అమిత్ త్రివేది మాట్లాడుతూ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మ్యూజిక్ అందమైన సంబరం- హృదయం నుండి నేరుగా, సహజంగా, ప్రామాణీకరంగా వచ్చింది. మెలొడీస్ ద్వారా కథలను భాగస్వామ్యం చేయడం, ప్రజలతో లోతైన స్థాయిలో కనక్ట్ అవడం గురించి అని నేను భావిస్తాను. ఈ ప్లాట్ ఫాంతో భాగంగా ఉన్నందుకు నేను నిజంగా కృతజ్ఞతగా భావిస్తున్నాను, ప్రేక్షకులతో కలిసి కొన్ని గుర్తుండిపోయే క్షణాలను కలిగించడానికి ఆతృతగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో యతీష్ మెహ్రిషి, పాటల రచయిత ఆర్మన్ మాలిక్, గాయని నిఖిత గాంధీ, కళాకారుడు రఫ్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : యుగ పురుషుడు విశ్వఖ్యాతి నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మహనీయునికి గాండ్ల మిట్ట కూడలి వద్ద చిత్రపటానికి ఘనంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వ ర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు, ప్రభంజనం అదొక సంచలనం తెలుగు వాడి విశ్వరూపం వెండి తెరపై రారాజుగా వెలుగొందార న్నారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బీసీ సంఘ అధ్యక్షుడు రవి యాదవ్, జిల్లా మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ జనార్దన్ రాజు, వాసుదేవ రెడ్డి పట్టణ అధ్యక్షులు జగన్నాథం , దాసరి గణేష్, గోపాల్ శెట్టి, గోవిందస్వామి, పరంధాం, ప్రసాద్, యోనా, సురేష్ రాజు, కృష్ణాపురం డ్యాం చైర్మన్ అన్నామలై, సోమశేఖర్ యాదవ్ సంధాని , దాము, రవి రాజు వేలాయుధం, రుక్కు బాబు, సోమశేఖర్, రామచంద్ర రాజు, గణేష్ రాజు, భద్రరాజు, దస్తగిరి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం : తహసీల్దారు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పరిసరాల పరిశుభ్రతే 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' లక్ష్యమని శ్రీకాళహస్తి తహసీల్దారు లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తహసీల్దారు కార్యాలయ ఆవరణలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తహసీల్దారు కార్యాలయ ఆవరణం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ నిర్వహిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అన్నారు. ఇందులో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర - తొట్టంబేదు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని తొట్టంబేడు తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో సురేంద్రనాథ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తొట్టంబేడు తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ రెండు కార్యాలయ ఆవరణ శుభ్రం చేశారు. పరిశుభ్రత ప్రాధాన్యత గురించి అధికారులు వివరించారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త ఉన్నం వాసుదేవనాయుడు, మండల పరిపాలనాధికారి మధుసూధనారెడ్డి , ఇంచార్జ్ విస్తరణాధికారి అంకయ్య, ఏపీవో సుజాత, ఏపీఎం ఇందిరా గాంధీ, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర - వెంకటగిరి: ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆరో వార్డులను సాలి కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు శ్రీరామదాసు గంగాధరం సీనియర్ న్యాయవాది రాజారావు మాట్లాడుతూ పేదవాడు కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి తెలుగుజాతి ఔన్నత్యాన్ని తెలుగు భాష అభివృద్ధి దశ దిశలు వ్యాప్తి చేసిన మహానటుడు ఎన్టీఆర్ అని తెలుగు రాష్ట్రాల్లో ఇంతటి ప్రజాదరణ కలిగిన నాయకుడు గాని నటుడుగాని ఎవరూ లేరని ఈ ఘనత ఎన్టీఆర్ కే సాధ్యమైందని అభివృద్ధి సంక్షేమాన్ని ఏకతాటిపై తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కేవలం పార్టీ పెట్టి 9 నెలలకే ముఖ్యమంత్రి అయ్యి ఈ రికార్డును దేశంలో ఎవరు ఇంతవరకు బద్దలు కొట్టలేదని రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేద ప్రజలకు ఆకలిని తీర్చిన మహెూన్నతమైన వ్యక్తి రాముడికి కృష్ణుడికి అసలైన రూపంగా దేశ ప్రజలకు గుర్తుంది పోయాడని ఈ పాత్రలకు ఆయన ఒక్కరే న్యాయం చేశారని తెలిపారు.

చౌడేపల్లిలో మహానేతకు ఘన నివాళి

విశాలాంధ్ర -చౌడేపల్లి: చౌడేపల్లి బస్టాండ్ నందు మండల అద్యక్షులు శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) అధ్యక్షతన మన ఆరాధ్య దైవం, పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, ప్రజలే దేవుళ్ల సమాజమే దేవాలయం అనే సిద్ధాంతాని ప్రతిపదించిన మహెూన్నత వ్యక్తి, తెలుగు ప్రజల చిరస్మరణీయుడు, నిరుపేదల ప్రాంతఃస్మరణీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, యుగపురుషుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సమదర్భంగా లిచౌడేపల్లి బస్టాండ్ నందు మండల నాయకులు, కార్యకర్తలు అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో మండల నాయకులు కోటూరు చంద్రమౌళి ఆవుల రామచంద్ర గిరి రాజు ముని వెంకటప్ప మాజీ ఎంపీటీసీ వెంకటరమణ కొండ వారి ప్రభాకర పెద్దూరు రమణ యువ నాయకుడు పవన్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నందమూరి తారక రామారావు సేవలు ఆదర్శనీయం : బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం నిరంతర పోరు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సేవలు ఆదర్శనీయమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ అన్నారు. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ... తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీకగా... చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన మహానుభావునిగా నందమూరి తారక రామారావు నిలిచి పోయారన్నారు. ప్రతి తెలుగు బిడ్డ గుండెలో ఎన్టీఆర్ స్థానం శాశ్వతం అన్నారు. ఎన్టీ రామారావు మహిళలకు ఆస్థిలో సమాన హక్కు తీసుకుని వచ్చి సమాజంలో మహిళలు ఎవరికీ తక్కువ కాదని నిరూపించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకు దక్కుతుందన్నారు. నేడు మహిళలకు సమాజంలో మంచి గౌరవం లభిస్తోందంటే అందుకు కారణం ఎన్టీ రామారావు అని బొజ్జల బృందమ్మ చెప్పారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదం తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్థాపించిన ఘనత కూడా ఆయనదేనన్నారు. నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.2లకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టి చరిత్ర సృష్టించారన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చి వారి గుండెల్లో పదిలంగా నిలిచి పోయారని వారు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మండల వ్యవస్థ ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదే అన్నారు. పేదల సంక్షేమం కోసం నందమూరి తారక రామారావు నిరంతరం కృషి చేశారన్నారు. అలాంటి మహెూన్నత వ్యక్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాగా ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకుని బొజ్జల బృందమ్మ పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ చేశారు. ఇందులో రేణిగుంట మండలానికి చెందిన మీనాకు రూ. 98,134, లక్ష్మణ్ రెడ్డికి రూ.25,166... ఏర్పేడు మండలానికి చెందిన హేమలతకు రూ.87,266, మధుకు రూ.60,350... తొట్టంబేడు మండలానికి చెందిన ఏ.లక్ష్మయ్యకు రూ. 25,550... శ్రీ కాళహస్తి గ్రామీణ మండలానికి చెందిన ధనుష్ కు రూ.25 ,437... శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన పి. రాజేష్ కు రూ.1,07,730, భారతికి రూ.41,970, సుస్మితకు రూ.74,000, పి..ప్రసాద్ కు రూ.1,07,271లు చెక్కు రూపంలో అందించారు. తదుపరి మున్సిపల్ కార్యాలయం వారు 20వ వార్డులో ఏర్పాటు చేసిన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠ రమేష్, చెంచయ్య నాయుడు, మిన్నల్ రవి, గుర్రప్ప శెట్టి, గాదిపాకుల గోపీనాథ్, సుమతి, సుప్రజ, మల్లేశ్వరమ్మ, గాండ్ల కుమార్, కాసరం రమేష్, రామచంద్రయ్య, బషీర్, ఉమేష్ రావు మోరే, నివేదిత మోరే, కుమారి, శాంతమ్మ, సరోజనమ్మ, జిలానీ భాష, షాకీర్ అలీ, ఖాదర్ బాషా, నెమళ్లూరు బుజ్జి, ఆర్ముగం, కిట్టు, వెంకట రామానాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, వెంకటసుబ్బారెడ్డి, కేవీ ప్రతాప్, మురళి, శివారెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, పోలూరు శ్రీనివాసలురెడ్డి, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - పలమనేరు : తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు సేవలు మరువలేనివని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలలో భాగంగా శనివారం ఆయన బైరెడ్డిపల్లి చెక్పోస్ట్ కూడలి, మరియు వీ.కోట ఎన్టీఆర్ సర్కిల్లో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. నటన రంగం నుంచి రాజకీయ రంగంలో అడుగుపెట్టి బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ తెచ్చిన ఎన్నో పథకాలు నేడు దేశవ్యాప్తంగా అమలవుతుండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు బట్టల పంపిణి తో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రామచంద్ర నాయుడు, వీకోట మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, రాంబాబు, విశ్వనాధ్, సోమశేఖర్, చౌడప్ప, ఈశ్వర్ గౌడు,శబరీష్, శివకుమారి, శివ, జనసేన నాయకులు దిలీప్, బాబు,నాగరాజ్ మరియు బైరెడ్డిపల్లి మండల ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్లూరులో: తెలుగుజాతి చరిత్ర ఉన్నంతవరకు తెలుగువారి గుండెల్లో ఉండే ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి లెక్కల ధనంజయ నాయుడు, కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రయత్నించిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి,గొప్ప కథానాయకుడిగా, గొప్ప నాయకుడుగా ఎదిగారని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బండ్ల రమేష్, నాగరాజు నాయుడు, గోపి నాయుడు, రెడ్డి శేఖర్ నాయుడు,యర్రయ్య, మహేష్, కుమార్, అశ్రుఫ్, వెంకట ముని నాయుడు, మురళి, పూల రమేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యార్థం ఆనందగిరికి విశాలమైన రోడ్డు

- చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం ఊట్ల వారి పల్లి సమీపంలోని ఆనంద గిరిపై వెలసి ఉన్న వల్లి సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయమునకు వచ్చే భక్తుల సౌకర్యార్థం విశాలమైన రోడ్లు నిర్మిస్తున్నట్లు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తెలిపారు. శనివారం సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పులివర్తి నాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద నుండి దామలచెరువు ం పాకాల మెయిన్ రోడ్ వరకు సుమారు 600 మీటర్ల రోడ్డును 1 కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.ఈ రోడ్డు నిర్మించడం ద్వారా స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలకు ఎటువంటి ఇబ్బందికి ఉండదన్నారు. రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు , ఆలయ కమిటీ సభ్యులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర -యర్రావారిపాళ్యం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారంస్వచ్ఛ ఆంధ్ర బిస్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వ హించాలని తహసిల్దార్ పరమేశ్వర స్వామి తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, మండలంలో ఉన్న అన్ని కార్యాలయాలు పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పరమేశ్వర స్వామి, వీఆర్వోలు, సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు పట్టణ ,మండల టిడిపి నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రివర్యులు తెలుగువారి ఆరాధ దైవం సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహిం చారు. ముందస్తుగా ఆయన విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రత్నమ్మ సివి రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ రామయ్య ప్రకాష్ సుబ్రహ్మణ్యం రాజు చెదల వెంకట్ రెడ్డి భీమ్‌గానిపల్లి రమణ సమీపత్రి యాదవ్ బాలాజీ కాలనీ సుబ్రహ్మణ్యం గంగాధర్ షామీర్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రవ్యాప్తంగా 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరవ తరగతికి ప్రవేశం చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ నిర్వహిస్తున్న నవోదయ పరీక్షలకు పుంగనూరు పట్టణంలో ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మూడు కేంద్రాల్లో 588 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అందులో భాగంగా 543 మంది విద్యార్థులు మాత్రమే హాజరై నవోదయ పరీక్షలు రాయడం జరిగింది మిగతావారు హాజరు కాలేకపోయారు దీంతో నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

మన్నవరంలో క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శ్రీకాళహస్తి మండలం మన్నవరంలో ఆర్ సీఎన్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ టోర్నమెంటు విజేతలకు శనివారం శ్రీకాళహస్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు బహుమతులు పంపిణీ చేశారు. పది రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంటులో 22 జట్టులు పాల్గొన్నాయి. ఈ టోర్నీలో కమ్మకొత్తూరు జట్టు విజేతగా నిలిచింది. రన్నర్స్ గా రాజుగుంట నిలిచింది. ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా రంగినేని చెంచయ్య నాయుడు హాజరయ్యారు. విజేతకు రూ.30వేలు, రన్నర్స్ కు రూ.20వేలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ రూ.5వేలు అందించారు. రానున్న రోజుల్లో యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడానికి ఇలాంటి టోర్నమెంటులు మరెన్నో నిర్వహిస్తామని చెంచయ్యనాయుడు ఈ సందర్భంగా తెలిపారు.

ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించిన మధురాయల్

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పలమనేరు శాసనసభ్యులు నూతన కాలువ అమర్నాథ్ రెడ్డి వీరాభిమాని మధు రాయల్ ఆధ్వర్యంలో తన కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగువారి ఆరాధ దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందస్తుగా ఆయన చిత్రపటంలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పేదలకు పండ్లు పాలు బట్టలు పంపిణీ చేసి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

పశువైద్యశాల ఏడి మనోహర్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని పశు వైద్యశాల ఏడి మనోహర్ ఆధ్వర్యంలో పుంగనూరు డివిజన్ పరిధిలోని పశు వైద్యశాల అధికారులు సిబ్బంది తమ తమ ద్విచక్ర వాహనాలో హెల్మెట్ ధరించి ప్రయాణించి వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏడి మనోహర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది ఉద్యోగస్తులు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యి ప్రాణాలు కోల్పోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులు తమ విధి నిర్వహణకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంలో ప్రయాణించాలని కోరడం జరిగింది. మనం జాగ్రత్త తీసుకుంటేనే మన కుటుంబం బాగుంటుందని లేని పక్షాన మన మన కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు .

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ లో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుపతి రూరల్ మండల ఎంపీడీఓ కె.రామచంద్ర అన్నారు.శనివారం తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కె.రామచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని కోరారు. మన ఇల్లు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్య ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్వేటి నగరంలో పేదలకు తెలుగు తమ్ముళ్లు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు చంగ్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రవి యాదవ్, తిరుమల నాథ్, జనార్దన్ రాజు, వాసు దేవ రెడ్డి హేమంత్ రెడ్డి, సందాని, ప్రసాద్, పరంధాం, దస్తగిరి, రవి రాజు జగన్నాథం చెంగల్ రాయలు,. తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరులో: మండలం. మండల కేంద్రంలోని పెనుమూరులో శనివారం ఉదయం ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జరుపుకున్నట్లు మండల కన్వీనర్ రుద్రయ్య నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పార్టీ కార్యకర్తలతో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించి ఎన్టీఆర్ అమర హై ఎన్టీఆర్ అమర హై అనే నినాదాలతో మార్మోగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

కానరాని వర్ధంతి

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గతంలో ఘనంగా నిర్వహించే ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ప్రస్తుతం మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం ఫోటో కే పరిమితమైందంటూ టిడిపి నాయకులు , కార్యకర్తలు గుసగుసలాడుకొనుచున్నారు. 9 గంటలకు వర్ధంతి వేడుకలని నాయకులను కార్యకర్తలను పిలిసి, 08.30 గంటలకె ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి మండల ప్రెసిడెంట్ వెళ్లిపోవడంతో 9 గంటలనుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన నాయకులు నిరాశతో తిరిగి వెళుతూ నిరాశకు లోనయ్యారు,మండలంలో ఈయన నాయకత్వంలో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిందని పార్టీ స్థాపించిన రోజు నుండి ఇప్పటివరకు పెళ్లకూరు మండలానికి టిడిపికి పట్టుకొమ్మని, ఈ విషయంలో మండలానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని ఆ విషయాన్ని గత ఎలక్షన్ లో తిరిగి నిరూపించుకున్నామని విజయానంతరం కష్టపడిన నాయకులను కార్యకర్తలను పక్కనపెట్టి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇలానే కొనసాగితే పెళ్లకూరు మండలంలో ఇతర పార్టీ వాళ్లకు బలం చేకూర్చినట్టు అవుతుందని, ఇకనైనా ఈ సాంప్రదాయం మానీ ,అందరినీ కలుపుకొని ఐకమత్యంగా పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేయాలని పలువురు నాయకులు ధైర్యంగా చెప్పలేక ఆ నోట ఈ నోట ప్రచారం జరుగుతుంది.

ఉల్లాస్‌పై దృష్టి సారిస్తే 100 శాతం అక్షరాస్యత సాధించవచ్చు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం నందు ఈ శనివారం జరిగిన ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మెన్‌లు అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని ఈ కార్యక్రమంకు అడల్ట్ ఎడ్యుకేషన్ ఎ.నాగేశ్వర్ రెడ్డి, గుడిపాల యం.పి.డి.ఓ శివరాజు, రిటైర్డ్ టీచర్ త్యాగరాజులు నాయుడు, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ టి.కన్దేస్వర్ రావు, ఎపియం సుధా రాణి సి.సి. లోకనాధ రెడ్డి, సహ దేవ, వాలంటీర్ టీచర్లు 20 మందిహజరైనారు, ఈ కార్యక్రమ ఉద్దేసించి అడల్ట్ ఎడ్యుకేషన్ ఎ.నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 20 నుంచి మండలంలో గుర్తించిన నిరక్షరాశులను 100% అక్షరాస్యులుగా తీర్చిదిద్దవలసిందిగా కోరారు. గుడిపాల మండల ఏపీఎం సుధారాణి మాట్లాడుతూ సాయంత్రం అంగన్‌వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు. మండలాల వారీగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి, అంగన్‌వాడీ, సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీ.ఓ.ఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ టీచర్లు, ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకు నేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం రెండు గంటల సమయం బోధన గావించి గ్రామ పరిధిని ఆయాలు, పాఠశాల కుక్ లు, నైట్ వాచ్మెన్లు ఇతర గ్రూపు సభ్యులు అందరిని ఆర్థికపరంగా డిజిటల్ పరంగా అక్షరాస్యులుగా చేయుటకు ఈ కార్యక్రమ ఉద్దేశాలను లక్ష్యాలను డిస్టిక్ నుండి విచ్చేసిన వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ టి. కందేశ్వరరావు వివరించారు. అనతరం వాలంటీర్ టీచర్లకు మేటీరియల్ ను అంద జేసారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర - పాకాల : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పాకాల మండలంలో చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని .ప్రభంజనమన్నారు. వెండితెరపై రారాజుగా వెలుగొందారని, రాజకీ యాల్లో మహానాయకుడిగా రాణిం చారని తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం,ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ ని నిర్మించి సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో ప్రజా ప్రజల మనసులు గెలిచిన గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ నాగరాజ నాయుడు తోపాటు అధిక సంఖ్యలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

మన పరిసరాలు మన శుభ్రత

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట పట్టణంలో శనివారం నాడు ఎంపీడీవో విష్ణుచిరంజీవి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు పంచాయతీ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేషం, ఈఓపిఆర్డి ప్రభురావు, ఇఓ మణి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ రవికుమార్,హెల్త్ సూపర్వైజర్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రేణిగుంట: మండల కేంద్రమైన రేణిగుంటలో మాజీ ముఖ్య మంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రేణిగుంటలోని ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు . పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అణచివేయాలని సొంతంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతికాలంలోనే ఆయనకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి ఆయనను ముఖ్యమంత్రిని చేశారు. ప్రతి పేదవాడు మూడు పూటల కడుపునిండా అన్నం తినాలనే ముఖ్య ఉద్దేశంతో ఒక రూపాయికే కేజీ రేషన్ బియ్యం పథకాన్ని అమలు చేసిన ఘనత తారక రామారావుకే దక్కుతుందని ఈసందర్భంగా కొనియాడారు. ఎన్టీఆర్ వీరాభి మాని, క్లస్టర్ ఇంచార్జ డీ.పుష్పనాథం మాట్లాడుతూ సినీ రంగంలో ఒక వెలుగు వెలిగిన ఎన్టీఆర్ అభిమాని అని చెప్పుకోవడం నాకు ఎంతో ఆనం దంగా ఉందని రాముడు,కృష్ణుడు, ఎలా ఉంటారో మన అందరికీ తెలియ జేసిన ఒకే ఒక నటుడు ఎన్టీఆర్ అని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ బూబ్ బాషా, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, ముస్లిం మైనార్టీ నాయకుడు,జీకే మునీర్, సంపత్, గంగమ్మ గుడి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పేదల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

విశాలాంధ్ర- తిరుపతి: పేదల ఆరాధ్య దైవం దివంగత నేత ఎన్టీ రామారావు అని టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తెలియజేశారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా బాలాజీ కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ తిరుపతి నగరానికి చిరస్థాయిగా నిలిచిపోయే విధం గా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళ యూనివర్సిటీ, సిమ్స్ , బర్డ్స్, తిరుమలలో అన్నదా నం ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరిం చారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి - పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ ప్రాంగణము ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నటుడిగా, నాయకుడిగా సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాటాడుతూ నటనలో ప్రయోగాలు చేసిన నటనా ప్ర్రావీణ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు చంద్రశేఖర్ నాయుడు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, సముద్రాల రవి నాయుడు, సముద్రాల సుధాకర్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు మునెయ్య నాయుడు, భాస్కర్ యాదవ్, కార్తీక్ నాయుడు, మధు నాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, వాడ వాడలా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు జరిగాయి.

కార్వేటి నగరంలో స్వచ్ఛ ఆంధ్ర క్లీనింగ్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినలోనే పంచాయతీ కార్యాలయం వద్ద ఈఓఆర్‌డి నాగరత్నమ్మ, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈ ఓఆర్‌డి మాట్లాడుతూ పంచాయతీలో ప్రతి పంచాయతీ కార్యాల యం, సచివాల యం వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనిసూ చిం చారు. మొక్కలను నాటి వాటిని సంరక్షిం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటడం వల్ల ప్రతి ఒక్క రూ ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి, హరికుమార్, సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం తో పాటు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ తో పాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, చూడచైర్ పర్సన్ కట్టారి హేమలత, పార్టీ నాయకులు కోదండ యాదవ్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్ తదితరు నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నగరంలో అన్నదానం నిర్వహించారు. చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జిల్లా పార్టీ కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు కాజూరు శీన లు విగ్రహానికి పూలమాలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు గల్లా రమేష్ గాంధీ మహేష్ పలువురు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రావారిపాళ్యంలో: మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా యర్రా వారిపాళ్యం మండలంలో ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

పుత్తూరులో :నారాయణ వనం పాలమంగళం ఉత్తరం గ్రామంలో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షులు దయాసాగర్, గ్రామ సెక్రటరీ తిరుమలయ్య పాల్గొనడం జరిగింది. , పార్టీ సీనియర్ నాయకులు సుకుమార్, కోదం డపాణి, బలరామయ్య, శేఖర్ నాయుడు, రామక్రిష్ణయ్య, నారాయణ, కొళ్లాపురి, సుబ్రమణ్యం,వెంకీ, గోపాలయ్య , ఇన్నబ్బ, నరసింహులు , నాగభూషణం, మునివేలు , శీను,భైరిస్వామి ,నాధముని ,రఘురామయ్య, సోమశేఖర్,మునిబాబు తదితరులు పాల్గొన్నారు. మరియు పండ్లు, చాక్లెట్లు పంచడం జరిగింది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపిడిఓ ఇందిర , డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషా

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ప్రతి మూడో శనివారం ఎంపిడిఓ ఇందిర, డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాషా అన్నారు శనివారం మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేసారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లెల్లో ప్రతి పట్టణాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఇందులో భాగంగానే మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తను సిబ్బందితో కలిసి శుభ్రపరిచి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టీఎంవీ కండ్రిగలో 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగ సచివాలయం వద్ద శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆ గ్రామ మాజీ సర్పంచ్ సోయిండి ఈశ్వర్ రెడ్డి చెప్పారు. ఇందులో భాగంగా టీఎంవీ కండ్రిగ సచివాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సచివాలయ పరిసరాలు, చేతి పంపు వద్ద పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోయిండి ఈశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హేమశ్రీ, సచివాలయ సిబ్బంది దివ్య, విన్నీ ప్రశాంత్, సభిత, గ్రామస్తులు కె. మునెయ్య, ఆర్. శంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సుభద్ర, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి ఖ్యాతిని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

- ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోనీ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గమళ్ళ పాళెం ప్రాంతంలో ఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయం సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నో ఆశయాలతో ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీని ఆయన వారసులుగాముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగి స్తున్నారన్నారు. ఎన్టీ రామారావు ఆశయాలకు అనుగుణంగా తామందరం పనిచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శీలం కిరణ్, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర రాజు బిల్లు చెంచు రామయ్య, మట్టం శ్రావణి రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభమేళాలో వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: మహా కుంభమేళా సందర్భంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్ రాజ్ లో ఏర్పాటు చేసిన శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం శ్రీ శ్రీనివాస కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ స్వామి వారి ఉత్సవర్లను కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉదయం 11 నుండి 12 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మహా సంకల్పం, మాంగళ్య పూజ, మంగళ సూత్రధారణ మొదలయిన ఘట్టాలతో శాస్త్రోక్తంగా శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని నిర్వహించారు. చివరిగా శ్రీ స్వామి అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళహారతి సమర్పించడం తో కళ్యాణం దిగ్విజయంగా ముగిసింది. శ్రీవారు, అమ్మవార్ల కళ్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పరవశంతో పులకించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు గోపీనాథ్ దీక్షితులు, హెచ్ డీపీపీ సెక్రెటరీ శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఈవో గుణ భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

యానాదుల భూముల ఆక్రమణపై నిరసన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం గోపాలకృష్ణ పురం యానాదులు గత 52 సంవత్సరాలుగా తొర్రూరు లెక్కదాకాల సర్వే నం: 348, 355లో ఐదు మంది సాగు చేసుకొని మామిడి చెట్లు పెట్టుకొని జీవిస్తున్నారు.వీరికి పొట్టదారు పాసు పుస్తకాలు కలవు. నేసనూరుకి చెందిన మనోహర్ రెడ్డి శనివారం భూములు నాదని, రికార్డులు నాపై ఉందని యానాదులను బెదిరించి, అసభ్య కరంగా తిట్టడం జరిగింది. ఈ భూమిలోకి యానాదులు ప్రవేశిస్తే చంపేస్తామని బెదిరించడం జరిగింది. దీని పైన గోపాలకృష్ణ పురం యానాదులు పుత్తూరు తహసిల్దార్ భూములను కాపా డాలని దౌర్జన్యం చేసిన మనోహర్ రెడ్డి పైన చర్యలు తీసుకోవాలని పుత్తూరు తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియచేసి తహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు వినతిపత్రం అందజేశారు. తహసిల్దర్ స్పందించి, యానాదుల భూములు కాపడుతానని, యానాదుల పై దౌర్జన్యం చేసిన మనోహర్ రెడ్డి పైన చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్య దర్శి వై.నందయ్య గ్రామస్తులు రామచంద్రయ్య, యం. కుమారు, రామయ్య, నాగమ్మ, సురేష్, జి.బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యన్టీఆర్ వర్ధంతి

విశాలాంధ్ర-చిల్లకూరు: తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, తెలుగు చలనచిత్రపరిశ్రమ ముద్దుబిడ్డ స్వర్గీయనందమూరితారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమం శనివారం తిక్కవరం గ్రామంలో మండల తెలుగుదేశంపార్టీ ప్రధానకార్యదర్శి నేలటూరు చిరంజీవి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. తిక్కవరం గ్రామ సర్పంచ్ ఓడూరు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చూపించిన మహనీయులు స్వర్గీయ యన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వల్ప కాలంలోనే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్పార్టీని మట్టి కరిపించిన ధీరుడు అని తెలిపారు. సీనియర్ నాయకులు కమ్మవారిపాలెం నాయుడు మాట్లాడుతూ పేదలకు సంక్షేమపథకాలు పరిచయం చేసిన యన్టీఆర్ అని యవ్వరూ మరువలేరని ప్రకటించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, సమాజంలో పేదలకు సామాజిక భద్రతా ఫింఛన్లు, పక్కా ఇండ్లు వంటి పలు పథకాలు అమలు చేసిన యన్టీఆర్ పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని తెలిపారు. యేరూరు ప్రవీణ్ రెడ్డి, మోమిడి వెంకట క్రిష్ణయ్య, కోట సతీష్ యాదవ్, మహిళా నాయకులు చెరుకూరి పద్మజ, మాజీ యంపిటిసిలు నాగరాజు, అన్నం మునిశేఖర్ గౌడ్, స్థానిక యువనేత మేకల కుమార్ తదితరులుపాల్గొన్నారు. భారీ అన్న దాన కార్యక్రమం జరిగింది.

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌ను నిర్వహించాలి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కొండల చెరువు గ్రామ పంచాయతీ కార్యదర్శి మునివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ఉన్న అన్ని వీధిలో పరిసర ప్రాంతాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర బిస్వచ్ఛ దివస్ కార్యక్రమం వలన గ్రామీణ ప్రాంతాలలో మురికి కాలువలను శుభ్రపరచుకోవడం అలాగే ప్రతి ఇంటిలోనూ, చెత్తను వేయుటకు డస్ట్ బిన్స్ ఉపయోగించు కోవాలని, పరిసరాలను శుభ్రపరచుకోవడం ఒక అలవాటుగా మారాలని అలాగే ప్రతిరోజు పరిసరాలను శుభ్రపరచడం కొరకు సమయం కేటాయిస్తానని తెలిపారు. అనంతరం సచివాలయం కార్యాలయ సిబ్బందితో కలసి పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేమన పద్యాలు దారి చూపే నేస్తాలు

శతావధాని ఆముదాల మురళి

విశాలాంధ్ర-గంగవరం: వేమన పద్యాలు దారి చూపే నేస్తాలని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో నిర్వహించిన జాతీయ స్థాయి వేమన పద్యాల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని చదివితే సంస్కారం అలవడుతుందన్నారు. వందకు పైగా వేమన పద్యాలు చెప్పిన 50 మంది పిల్లలకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి తులసినాథం నాయుడు పుష్ప లు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, బంగారు పతకాలు పుస్తక బహుమతులు అందించారు. హరికిషన్ కు పైనేని చిన్న బుచ్చినాయుడు స్మారక పురస్కారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో పైనేని చిన్న బుచ్చినాయుడు స్మారక పురస్కారాన్ని కర్నూలుకు చెందిన బాల సాహితీ వేత్త డాక్టర్ హరికిషన్ కు, వి.బసయ్య స్మారక పురస్కారాన్ని ప్రవచనకర్త గుమ్మడి జయరాం రెడ్డికి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి తులసినాథం నాయుడు, పుష్ప, చంద్రశేఖరయ్యలు అందించారు. కార్యక్రమంలో ధనంజయ రామకృష్ణప్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, కానాల బాల సుబ్రమణ్యం, సయ్యద్ మోహిద్దీన్, భారతి, జమున, మురళి పాల్గొన్నారు.

చరిత్ర మరువని మహానాయకుడు ఎన్టీఆర్

విశాలాంధ్ర-కోట: చరిత్ర మరువని మహా నాయకుడు నందమూరి తారక రామారావు నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. కోట పట్టణంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలోనే ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, పలగాటి జితేందర్ రెడ్డి, తూపిలి రాధాకృష్ణారెడ్డి, షేక్ షంశుద్దీన్, నౌషాద్, నాయబ్ రసూల్, ఎస్సీ సెల్ నాయకులు మర్రిపోలయ్య,దారా సురేష్, మురళి, వాటంభేటీ చెంగల్ రావు, బీసీసెల్ నాయకులు తీగల సురేష్ బాబు, కందల బాలకృష్ణ యాదవ్, కోటి, చాపల శ్రీనివాసులు, మహిళానాయకులు పోలమ్మ, సుహాసిని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవర్లకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి రవాణా శాఖ కార్యాలయంలో రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా వాసన్ ఐ కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్, జిల్లా రహదారి భద్రత వైద్యురాలు డాక్టర్ పూజావాణి ఉపాధ్యాయ, డాక్టర్ ఆలోక్ కుమార గుప్త పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 200 మంది పైగా మోటర్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోటర్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అతికానాజ్, స్వర్ణలత, పరిపాలన అధికారులు శ్రీనివాసులు, విజయ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంతోషమే.. నా సంతోషం

కార్యకర్తలకు ఈ -ఆటోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: కార్యకర్తల సంతోషమే తన సంతోషమని, పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు ఆర్థిక పురోభివృద్ధి సాధించి జీవనం సాగించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. తన జన్మదిన పుష్కరించుకుని కార్య కర్తల కోసం తెప్పించిన ఈ-ఆటోలు, ఈ- స్కూటర్లు, సైకిళ్ళు, తోపుడు బండ్లు, టీ స్టాల్స్, పానీ పూరి బండ్లను శనివారం సంబంధిత లబ్దిదారులకు పంపిణీ చేశారు. వీటిని జాగ్రత్తగా వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా తేదేపా అధ్యక్షుడు సీఆర్ రాజన్, రాజేశ్వరి, ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం

విశాలాంధ్ర-రామకుప్పం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థా పక అధ్యక్షులు నటసార్వ భౌముడు నందమూరి తారక రామారావు వర్ధంతి ని పురస్కరించుకుని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సర్కిల్ ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్డు ఫలహారాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, మునస్వామి, రామ్మూర్తి, మహమ్మద్ రఫీ, సురేష్, శంకరప్ప, ఆదిల్ బాషా, మంజునాథ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం

- ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం వద్ద 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం వద్ద మొదట స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ ను నిర్వహించాలని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త గురించి ప్రజలు అవగాహన పెంచుకోవాల న్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ చెత్తను తీసి వేసి... పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాన్ని తయారు చేసుకొని... ఆ చెత్తను పొలాలకు ఎరువులుగా వాడుకోవాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే దేశం, రాష్ట్రం కూడా బాగుంటుందన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండవ ర్యాంకు దక్కించుకున్న చిత్తూరు పార్లమెంటు

విశాలాంధ్ర -చిత్తూరు: సేవకు గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్న సత్యాన్ని నిజం చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. జనవరి 17న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ర్యాంకుల జాబితాలో చిత్తూరు పార్లమెంటుకు రెండవ స్థానం దక్కిడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేసిన కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందని కూటమి నాయకులు, కార్యకర్తలు చిత్తూరు పార్లమెంటు సభ్యుడి చిత్తశుద్ధిని, ప్రజాసేవను కొనియాడారు. దీని పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందిస్తూ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము మ్ము కానేయకుండా ప్రజా శ్రేయస్సుకోసం అనునిత్యం శ్రమిస్తానని ఆయన తెలిపారు. అలాగే పల్లె ప్రాంతాల ప్రగతి కోసం 5 కోట్ల పైచిలుకు ఎంపీ నిధులను కేటాయించి గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం కొన్ని పనులు పూర్తి గాక, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటు రూపురేకలు మారనున్నాయని తెలియజేశారు.ఎం.ఎస్.ఎం.ఈల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తున్నామనిఅంతేకాకుండా మామిడి రైతుల సంక్షేమం పై దృష్టి సారించి ఇందు కోసం చిత్తూరు జిల్లాలో మ్యాంగో బోర్డును నెలకొల్పేం దుకు సిద్ధమవుతున్నా మన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచు కొని చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే దిశగా ముందుకు సాగుతు న్నామన్నారుఇదంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆశీస్సు లు, జిల్లా ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చిత్తూరు పార్లమెంటు పరిధిలోని శాసన సభ్యులు, అధికారుల సమన్వయం, సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ముక్కంటి సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని శనివారం కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ఉమా కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలుఅందజేశారు. ఈకార్యక్రమంలోపీఆర్వోరవి,ఆలయసిబ్బంది పాల్గొన్నారు.

శివయ్య సేవలో నారా రోహిత్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన పరమశివుని శనివారం తెలుగు సినీ కథానాయకుడు నారా రోహిత్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఆర్వో రవి, సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు ప్రచారం లేకపోవడంతో పర్యాటకులులేక

వెలవెలబోతున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలు

విశాలాంధ్ర - తడ : ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ముందస్తు ప్రచారం ప్రజల్లో తీసుకెళ్ళ లేకపోవడంతో పులికాటు సరస్సులో నిర్వహించే బోటు షికారుకు పర్యాటకులు ఈసారి నామమాత్రంగా రావడంతో ఫ్లెమింగో ఫెస్టివల్ వెలవలా పోతుంది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ముందస్తు ప్రణాళికలతో ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లను ప్రభుత్వ అధికారులు స్థానిక నాయకులు విజయవం తంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేవారు. ఫ్లెమింగో ఫెస్టివల్ కు మంత్రులు సినీ ప్రముఖులు లాంటి కళాకారులచే ముందస్తు ప్రచారంతో ఫ్లెమింగో ఫెస్టివల్ ఏర్పాట్లు జరిగేవి కానీ ఈ ఏడు నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కు ఎలాంటి ప్రచారం లేకుండా నిర్వహిస్తూ వుండటంతో పర్యాటకులు లేక నామ మాత్రం గా నిర్వహిస్తున్నారని పలువురు చర్చించుకోవడం విశేషం.దానికి తగ్గట్టు గానే సంక్రాంతి సెలవులకు పాఠశాలలు సెలవు దినాలు కావడంతో విద్యార్థులు కూడా లేకపోవడంతో ఫ్లెమింగో ఫెస్టివల్ వెలవల పోతుంది .ఈ ఏడాది నిర్వహించే ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ స్థానిక అధికారులను ఇబ్బంది పెట్టడం తప్పితే వేరే లేదని చెప్పవచ్చు .శనివారం భీములవారిపాలెం పడవల రేవు వద్ద బోటు షికారుకు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు లేకుండానే పులికాట్ సరస్సు వద్ద ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించిన జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు చేతులమీ దుగా బోటు షికారు ను ప్రారంభించడమైనది. స్థానిక అధికారులే బోటు షికారు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సరస్సు వద్ద ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా శ్రీసిటీలో ప్రత్యేక సదస్సులు

విశాలాంధ్ర- సత్యవేడు:శనివారం ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్‌లో ఎంపిక చేసిన ఐదు కీలక వేదికలలో ఒకటైన శ్రీసిటీ,జీవవైవిధ్యానికి కార్పొరేట్ సహకారం,సుస్థిరత,ఎకో-టూరిజం అంశాలలో వినూత్న ఆలోచనలు రేకెత్తించే సదస్సులకు వేదికగా నిలిచింది.అలాగేసూళ్లూరు పేటలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ ప్రగతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు.శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో జరిగిన కార్పొరేట్ సామాజిక భాద్యత సిఎస్ఆర్ సదస్సులో కార్పొరేట్ చొరవ ద్వారా పర్యావరణ నిర్వహణ,సామాజిక స్పృహ అనే అంశాలను చర్చించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ బిఎన్హెచ్ ఎస్ సత్య సెల్వం,శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు,శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి,వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొని సమిష్టిగా వివిధ కీలక అంశాలపై ప్రస్తావించారు.ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీపాల్గొనడం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిబద్ధతకు నిదర్శనం అంటూ కలెక్టర్ వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. పులికాట్ సరస్సు, నేలపట్టు కు సంబందించిన ప్రాముఖ్యతను, జీవవైవిధ్యాన్ని వివరించారు. జీవవైవిధ్యాన్ని రక్షించడానికి, ప్రకృతితో సమతుల్య సంబంధాన్ని పెంపొందించడానికి పరిశ్రమలు, స్థానికుల సహకారం యొక్క ఆవశ్యకతను హైలైట్ చేశారు.శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించిన సెల్వం, తిరుపతి సర్కిల్ జీవవైవిధ్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో వ్యాపార లక్ష్యాలను సమతుల్యం చేయడానికి సిఎస్ఆర్ కార్యక్రమాల అవసరాన్ని ఆయన వెల్లడించారు. పులికాట్ సరస్సు, వలస పక్షుల నివాసాలను రక్షించడానికి కార్పొరేట్ భాగస్వామ్యా లను ప్రోత్సహిస్తూ బిఎన్హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ రితే ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు.శ్రీనిరాజు మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ పట్ల శ్రీసిటీ నిబద్ధతను హైలైట్ చేశారు. ఇక్కడ కేవలం హరిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామన్నారు. అభివృద్ధితో పాటు ప్రకృతి పరిరక్షణపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని తెలిపారు. సుస్థిర భవిష్యత్తు కోసం మన దృక్పథానికి అనుగుణంగా పులికాట్ సరస్సు వంటి సంపదను కాపాడుకోవడానికి సమిష్టి, నిరంతర కృషి అవసరమని,ఇందుకోసం ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ఉపకరిస్తుందని డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు.ప్రకృతి పరిరక్షణ ప్రయోజనం కోసం శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం తరపున సిఎస్ఆర్ క్రింద ఏటా కోటి రూపా యలు వెచ్చిస్తామని ప్రకటించారు.సదస్సులో పలువురు పరిశ్రమల ప్రతిని ధులు ప్రసంగిస్తూ ఫ్లెమింగోలతో సహా వలస పక్షుల కోసం ఆవాసాలను రక్షించడానికి పరిశ్రమ-సమాజం సహకారం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించారు.అలాగే స్థానిక క్రియా విశ్వవిద్యాలయంలో జీవవైవిధ్యం, చిత్తడి నేలల సంరక్షణపై రెండు రోజుల సమావేశం కూడా బిఎన్‌హెచ్ఎస్ కు చెందిన డాక్టర్ సత్య సెల్వం అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పక్షి శాస్త్రవేత్తలు... పుణుల భాగస్వామ్యంతో జరిగిన ఈ సమావేశంలో పులికాట్ సరస్సు యొక్క పర్యావరణ ప్రాముఖ్యతను ప్రముఖంగా చర్చించారు.

అలిపిరి టోల్‌గేట్ వద్ద సివిఎస్ఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుపతి జిల్లా ఎస్పి, టీటీడీ ఇన్‌చార్జ్ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ వి.ఎన్. మణికంఠ చందోలు, అలిపిరి టోల్‌గేట్ వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సీసీ కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించి, విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి పనితీరుపై ఆరా తీసిన ఆయన, తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.ఈ ఆకస్మిక తనిఖీల ప్రధాన లక్ష్యం:శాంతి భద్రతలను పర్యవేక్షించడం.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల వాహనాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్ట డం.భక్తుల భద్రతను మెరుగుపరచడం.తనిఖీల సందర్భంగా, విధుల్లో ఉన్న సిబ్బందిని మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా పరిశీలించడం తో పాటు అనుమానాస్పద అంశా లను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్ర తలకు భంగం కలగకుండా, సకాలంలో స్పంది ంచేలా టీటీడీ మరియు పోలీసు సిబ్బందిని సన్న ద్ధంగా ఉండమని సూచించారు.సకాలంలో స్పందిం చడం వల్ల భక్తులకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో ఇది దోహద పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్య క్రమంలో అలిపిరిసీఐ రామకిషోర్ మరియు టీటీడీ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

ఏపిఎస్పీడిసియల్ కార్యాలయంలో

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

విశాలాంధ్ర - తిరుపతి : 18 ఏపి.ఎస్పీ.డి. సియల్ టౌన్ డివిజన్ కార్యాలయంలో టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ ,రూరల్ ఈ.ఈ. వాసు రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించనున్నామని తెలిపారు .విద్యుత్ అధికారులు స్వయంగా పారిశుద్ధ్య పనిముట్లతో అధికారులు, సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది ఈ.ఈ. ల తో కలసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ , రూరల్ ఈఈలు మాట్లాడుతూ మన ఇల్లు, మన ఆఫీసు, మన పరిసరాలు శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆఫీసులో మరుగు దొడ్లు, ట్రీటెడ్ వాటర్ సరఫరాకు ప్రత్యేక చర్యలుతీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మన పరిసరాలు మన పరిశుభ్రత

కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

- జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను నిర్వహించి విజయవంతం చేయాలని డిఆర్ఓ నరసింహులు తెలిపారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గత 10 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఏర్పాటు చేసుకోవడం, మరుగు కాలువలు శుభ్రపరుచుకోవడం ప్రతి పల్లె, పట్టణంలో క్లీన్ అండ్ గ్రీన్ పాటించడం జరుగుతోందన్నారు. దీనివల్ల చాలావరకు వ్యాధులు రావడం తగ్గిందన్నారు. ప్రతి మూడవ శనివారం పల్లెలు, పట్టణాలు, కార్యాలయాలు, పరిసరాలు శుభ్రపరుచుకోవాలని తెలిపారు. జిల్లా లో ప్రతి శాఖకు ఒక్క నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, ఈ శనివారం మన పరిసరాలను, కార్యాలయాలను ప్రతి ఉద్యోగి వారి కార్యాలయం లోని టేబుల్, ఫైల్స్, ఎలెక్ట్రానిక్ వేస్ట్ వంటి వాటిని శుభ్రపరుచుకోవలన్నారు. కార్యాలయాలలో చెత్తను వేయుటకు డస్ట్ బిన్ ఉపయోగించుకోవాలని, మనం ఎంత శుభ్రంగా ఉంటామో మన పరిసరాలు అంతే శుభ్రంగా ఉంచుకోవాలని అది అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. అనంతరం ప్రతి రోజు పరిసరాల పరిశుభ్రత కొరకు సమయం కేటాయిస్తానని " స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ" చేసి కార్యాలయ ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను సిబ్బంది తో కలిసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.